శ్రీమతి స్లిప్పర్స్

ఆడవాళ్ళతో వచ్చిన తిప్పలివే సుమండీ! అసలేమయిందంటే—

అయిదారునెలల క్రితం... ఒక ఆదివారం నాడు... ఉదయంనుండి ఆదేపనిగా వాన పడుతుంది. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా గొడుగు లేకుండా బయటికి పోగలను కాని వాన ఏమాత్రం ఉన్నా అడుగు బయట పెట్టటానికి—గొడుగున్నా సరే - భయమూ, అసహ్యమూ. అదేమిటో అలా అలవాట యింది చిన్నప్పటినుంచీ.

ఆనాటి పేపరు సంపుటి... సంచిక దగర మొదలుపెట్టి సంపాదకుని పేరుదాకా కనీసం రెండుసార్లయినా చదివాను. ఇల్లంతా నాలుసార్లు వెతికాను. చదవని పుస్తకాలేమైనా దొరుకుతాయేమోనని. నా పిచ్చిగాని నేను కొనందే యింట్లో కొత్తపుస్తకాలెలా ఉంటాయ్! శ్రీమతి ఇంట్లో ఏదోపనిచేసుకుంటున్నది! పదిసార్లు పిలవగా వచ్చి పది క్షణాలు నిల్చొని - మొక్కుబడేదో తీర్చుకున్నట్లుగా—పోతూ పోతూ ఓ సలహా ప్రసాదించి పోయింది!

"అంత తోచకపోతే ఏదన్నా వ్రాసుకోరాదూ?"

చదువుకునే రోజుల్లో నాలుగయిదు కథలు వ్రాశాను... ఎరుగున్నవాళ్ళు మొహంమీదే చీవాట్లు పెట్టారు. ఎరుగనివాళ్లు ఉత్తరాలు వ్రాశారు. ఎంత త్వరలో మానుకుంటే ఆంధ్రదేశానికి అంత మంచిదట!

కాని మా శ్రీమతికి మాత్రం నామీద అభిమానం, గౌరవం! నేను చాలా బాగా వ్రాస్తాను అంటుంది... అది ఆమె దృఢ విశ్వాసం. ఆ ఆదివారం కూర్చుని రెండు కథలు వ్రాశాను. చిలుకపచ్చ సిల్కుచీర ఒకటి; సన్నజాజుల నెక్లెస్ మరొకటి. మొదటి కథలో శ్రీమతి బలహీనతను చిత్రించాను; చీరకు కావాల్సిన డబ్బుంది చేతిలో. తనకు కావాల్సిన చిలుకపచ్చరంగు ఉంది షాపులో. కాని ఆ చీర చీప్ క్వాలిటీ. అయినా ఆ రంగుమీదగల వాంఛకు దాసురాలై ఆ ధరతక్కువచీరే కొంటానికి సంసిద్ధురాలైంది ... కాని అంతమందిలో ఆ చీర కొనే ధైర్యంలేదు; ఇష్టంలేని గులాబి రంగు చీర కొనుక్కొచ్చుకున్నది.

రెండవ కథలో సన్నజాజుల నెక్లెస్ ఎందుకని చేయించుకోలేకపోయిందో వర్ణించాను. జీవితంలో ఏదయినా విలువయిన వస్తువు ఏర్పరచుకోవటానికి ఒకే ఒక్కసారి అవకాశం వస్తుంది. ఆ అవకాశాన్ని సద్వినియోగంచేసుకున్నారా చేసుకున్నట్లు, లేదా వారికి తిరిగి అలాంటి అవకాశం యిక ఆ జీవితంలో లభించదు. శ్రీమతి అలాంటి అవకాశాన్ని దుర్వినియోగమే చేసుకున్నది. సన్నజాజులనెక్లెస్ శ్రీమతికి అందని అందం.. పెట్టుకోవాలనే కోరిక తీరని కోరిక!

కొండముది హనుమంతరావు

ఒకటి వీక్లీకి, రెండవది డైలీకి పంపించాను. నెల తిరిగేసరికి అచ్చయి కూర్చున్నాయి.

ఇక చూసుకోండి, శ్రీమతి సాధింపు మొదలు.

సాయంత్రం ఆఫీసునించిఇంటికివచ్చాను. శ్రీమతి పందిరిమీద ముసుగు పెట్టుకుని పడుకుని ఉంది. హడిలిపోయాను. జ్వరం వచ్చిందేమో. నెలాఖరు. చేతిలో డబ్బుకూడా లేదు మందిప్పించటానికి. అదీగాక నిన్నటికి మూడు రోజులనుండి స్వహస్తం! ఈ రోజే స్నానంచేసి ఇంట్లోకి వచ్చింది. ఈ నెలకి బాధ గడిచిపోయింది. గదా అని సంతోషిస్తుంటే, ఇప్పుడిదేమిటి?

ముసుగు తొలగించి చేయిపట్టుకుచూశాను. చల్లగానే ఉంది. జ్వరమేమీ లేదు. మరి కారణం? నా మెదడుకు అందింది కాదు.

ఒక అరగంట బ్రతిమిలాడాను. శ్రీమతి విషయం కథల్లోకి ఎక్కించినందుకు విరసన యీ అలుక! సరే శ్రీమతి విధించిన శిక్ష అనుభవించకపోవటం ఎందుకని చన్నీళ్ళ స్నానంచేసి వంట ఉపక్రమించాను. నిప్పు రాజేసి బియ్యం కడగబోతున్నాను.

అంతలోకి శ్రీమతి అమాంతంగా నా చేతిలోంచి బియ్యం గిన్నె లాక్కుంది. శ్రీమతి హృదయం నవనీతం సుమండి! ఇట్టే కరిగిపోతుంది.

ఆ తర్వాత ఒకవారం రోజుల కనుకుంటాను రాత్రిపూట అన్నది.

"శ్రీ శ్రీ తెలివిగలవాడులాగా ఉంది"

"అది నీ ఉద్దేశమా?"

"సబ్బుబిళ్ళ, అగ్గిపుల్ల, కుక్కపిల్ల కవిత కవర్హం కాదని ఎంత ధైర్యంగా చెప్పాడో చూశారా?"

రెండుమూడు నెలలక్రితం 'ఏదయినా చదువుకోటానికి పుస్తకం యీయండి' అని అడిగితే డ్రాయరుమీద ఉన్న 'మహాప్రస్థానం' యిచ్చాను. కొన్నిమందులు కొందరికి చాలా ఆలస్యంగా పని చేస్తాయి. అది శరీరతత్వాన్నిపట్టి ఉంటుంది. మహాప్రస్థానం మూడు నెలలకి శ్రీమతిమీద తన ప్రభావాన్ని చూపించింది కాబోలు?"

"మొదలుపెట్టిన కథ మానేశారేం?"

శ్రీమతి అనేది నాకర్థం కాలేదు; ఆ రెండు కథలవల్ల శ్రీమతి అంతగా బాధపడిందని నేనాతర్వాత ఏమీ రాయలేదు.

"నేనేం మొదలుపెట్టాను"

"అదేనండి-శ్రీమతి స్లిప్పర్స్ అని ఏదో మొదలుపెడ్తిరిగా?"

అప్పుడు జ్ఞాపకం వచ్చింది. శ్రీమతి స్లిప్పర్స్-అని మొదలుపెట్టానుగాని పూర్తిగా వ్రాయలేదు. మళ్ళీ ఏంతిరుగుబాటు వస్తుందోఅని, బాధపెట్టటం ఎందుకులే అని. పాపం! శ్రీమతి రోజూ ఎదురుచూస్తున్నది కాబోలు పూర్తిచేస్తానని.

నేను 'స్లిప్పర్స్' కథ కవర్హమనే పూర్తి చేయలేదని ఆమె ఉద్దేశం. అందుకే శ్రీశ్రీ ఉపోద్ఘాతం!

"మరి ఆనాడలా వస్నేదో పెద్దగా అవమానించినట్లు అడిగావ్! అన్నాను.

శ్రీమతి చెక్కిళ్ళు కందినయ్... బుంగమూతి పెట్టింది. కోపంవచ్చింది... ఇంట్లోకి విసవిసా పోయింది.

అందుకే మొదట అన్నాను-ఆడవాళ్ళతో వచ్చిన తిప్పలివేసుమండీ! ఇట్టే కోపం వస్తుంది!

మరి కోపం తీర్చాలిగా! కాగితం, కలం తీసుకున్నాను.

* * *

కరువులో అధికమాసం అన్నట్లుగా శ్రీమతి చెల్లెలు వివాహం నెలాఖరున వచ్చింది. వందరూపాయలు షాపింగ్ కి కావాలంది. తప్పేదేముంది! ఎవడికాళ్ళో పట్టుకుని వచ్చే నెలజీతంలో తీరుస్తానని చెప్పి అప్పుతెచ్చాను.

తనకు కావాల్సిన చీరలూ, అవీ కొనుక్కున్న తర్వాత స్లిప్పర్స్ కొనాలన్నది- పెళ్ళికి కొత్తవి లేకపోతే పుట్టింటివారు నవ్వుతారట! పల్లెటూరు పెళ్ళికిపోతూ కొత్తవెందుకు, ఆ హడావుడిలో పోతేయ్... పెళ్ళికిపోయివచ్చాక కొనుక్కుందువుగానిలే పాతవి వాడుకో-అన్నాను. వింటేగా.

కొత్త స్లిప్పర్స్ కొన్నది. ముఖమల్ స్లిప్పర్స్-రంగు కారునలుపు: శ్రీమతి వాడేది అవే! తనమాట వింటారని నమ్మకమున్న వాళ్ళందరికీ చెప్తుంటుంది—అవే వాడండి అని-రేడియోసిలన్ ప్రకటనలాగా.

రైలుస్టేషనులో దిగాము. మా అత్తవారు స్టేషనుదగ్గఱకు బండి పంపిస్తారనుకున్నాము. పెళ్ళిహడావుడిలో తీరిందికాదు కాబోలు— బండిలేదు, కనీసం మనిషికూడా లేదు. బాడుగకువచ్చే బండ్లుండవు. పల్లెటూరుకదా మరి! ఇంటికిపోయి మనిషినెవరినయినా పంపిస్తాము అని స్టేషనుమాష్టర్ని బ్రతిమిలాడి పెట్టె స్టేషనులో పెట్టించాము.

మావాళ్ళయిల్లు నాలుగు ఫర్లాంగులుంటుంది. నడుద్దాం అని బయల్దేరాం. ఒక ఫర్లాంగు నడిచాం. అక్కడిదాకా కంకర రోడ్డు; బాగానేఉంది. ఆ తర్వాత మట్టి రోడ్డు. అంతకుక్రితంరోజు వానకురిసిందేమో రోడ్డు తడితడిగా ఉంది. నా చెప్పులు అంతగా మట్టికి అంటుకోని కారణాన నాకు నడక సాగుతూనేఉన్నది. కాని శ్రీమతి బాధ చూస్తే నాకు నవ్వువచ్చింది.

అనకూడదు కాని యీ చదువుకున్న ఆడవాళ్లున్నారు చూశారూ, పిల్లల్ని కంటారు గాని వాళ్లని పెంచటంమాట అలాఉంచి కనీసం చంకలోనుండి జారిపోకుండా ఎత్తుకోవటమయినా చేతకాదు; ఎంత చదువుకున్నా ఆడంబరం పోదు.

గొప్పకోసం జార్జెట్ చీరె కట్టుకుంది. ఒక పక్కన పమిట జారిపోతున్నది. చంకలోని పిల్లవాడు జారెటుచీరెదవటంవల్ల మరీ జారిపోతున్నాడు. పమిటనూ, పిల్లవాణ్ని జారిపోకుండా సర్దుకోలేక నానాఅవస్థా పడుతున్నది. పైగా కొత్తస్లిప్పర్స్. నేలతడిగా ఉందని చెప్పానుగదూ...స్లిప్పర్స్ నేలకంటుకుపోతున్నాయి. వేసిన అడుగు తీయటానికి అయిదునిమిషాలు పట్టున్నది.

కళ్ళలో నీళ్ళు గిరగిరా తిరుగుతున్నాయి.

"కొంచెం వీడ్ని తీసుకుందురూ! మరీ చంకలో నిలవటంలేదు వెధవ."

పసివాడు జారిపోవటం వాడి తప్పట! తన చేతకానితనమని అభిమానం ఒప్పుకోనీయదు.

సరే వాడ్ని నేనెత్తుకున్నాను. నా తెలివితక్కువగాని దానికే చేతకానప్పుడు నాకు చేతనవుతుందా?! పోనీ ఆడవాళ్ళు ఎత్తుకునేటట్లు చంకనెత్తుకుందామంటే మనసు ఒప్పటం లేదు. చుట్టుప్రక్కల ఎవరూ లేకపోయినా మొగవాడ్నికదా చూస్తూచూస్తూ పిల్లవాడ్ని చంకనెలా ఎత్తుకునేది మీరే చెప్పండి. చేతిమీద నిలుస్తేగా, ఊహు!

ఇందాక శ్రీమతి బాధను చూసి నాకు నవ్వు వచ్చినట్లే ఇప్పటి నా అవస్థను చూస్తే శ్రీమతికి జాలి కలిగి ఉంటుంది.

"అలా కాదు. ఒక పని చెయ్యండి" అని పిల్లవాడ్ని నా దగ్గఱ నుంచి తీసుకుని, స్లిప్పర్స్ విప్పి "ఇవి పట్టుకోండి" అన్నది.

చుట్టూ చూశాను. కనుచూపుమేఱలో ఎవరూ లేరు. ఊరు యింకా ఒక ఫర్లాంగు నడిస్తేగాని రాదు.

పట్టుకున్నాను - ఎందుకు పట్టుకోమందో తెలియకపోయినా.

"ఇక నడవండి...ఇద్దరికీ తేలికగా నడక సాగుతుంది"

హతోస్మి!

చేతిలో న్యూస్ పేపరయినా ఉంది కాదు - స్లిప్పర్స్ని చుట్టేందుకు వసుదేవుడంతటివాడే గాడిదకాళ్ళు పట్టుకున్నాడట. అవసరం ఎంతటి పనయినా చేయిస్తుంది. శ్రీమతి కాళ్ళు కాదుగా, కాలిజోళ్లు! ఫర్వాలేదు. నన్ను నేను ఓదార్చుకున్నాను. అంటే నా అత్మను నేను మోసగించానన్నమాట.

ఒక ఫర్లాంగు నడిచివచ్చాము. ఊరు వచ్చింది. ఊళ్ళో ఇంకా ఒక ఫర్లాంగు నడిస్తేగాని మా వాళ్ళయిల్లు రాదు.

పల్లెటూళ్ళలో కొత్త వాళ్లెవరయినా రోడ్డుమీద పోతున్నారంటే ఆడా, మొగా అందరూ తొంగి తొంగి చూస్తారు! నాకు సిగ్గుగానే ఉంది-ఏంతమంది నన్ను చూసి నవ్వుకుంటున్నారో! ఒకటి మాత్రం నిజం!- నూటికి పదిమందయినా నన్ను చూసి జాలి పడకపోరు! నా అవస్థ నర్థంచేసుకోకపోరు.

తలవంచుకుని సిగ్గుపడుతూ కొత్తకోడలులాగా నడవాల్సివచ్చింది. శ్రీమతి ఠీవిగా కొత్తల్లుడిలాగా నడిచింది. రోడ్డు మలుపు తిరిగాము. మా అత్తవారియిల్లు కన్పిస్తున్నది. పందిరి, మామిడితోరణాలు, రంగు కాగితాలు. పందిట్లో ఎవరోకూర్చుని ఉన్నారు.

బుద్ధి ఆలస్యంగా పని చేసింది సమయానికి లేనిది.........

స్లిప్పర్స్ శ్రీమతి చేతికిచ్చి పిల్లవాడ్ని నేను తీసుకున్నాను. అవస్థమాట అలా ఉంచి అవమానం తగ్గుతుంది కదా! ఈ పని అసలు ఊళ్ళోకి రాగానే చేయాల్సింది. పోనీ కనీసం ఇప్పుడయినా గుర్తుకు వచ్చింది. కొంతవరకు అదృష్టవంతుణ్ణే - బావమరదుల ఎగతాళినుండయినా తప్పించుకోగలాను!

"ఇదేనా రావటం! ఇంకా బండిపంపిద్దామనుకుంటున్నాను స్టేషనుకి."

పెద్ద బావమఱది పలకరించాడు.

"ఇందాక అక్కయ్య చంకలో పిల్లవాణ్ణి బావగారి చేతిలో స్లిప్పర్సూ చూసినట్లు గుర్తే!"

చిన్న బావమఱది పరిహాసమాడాడు.

"మొత్తానికి బావ చేత నీ స్లిప్పర్స్ మోయించావన్నమాట. భలే దాని వేసే అక్కయ్యా!"

మఱదలుపిల్ల - పెళ్లికూతురు—పగలబడి నవ్వింది.

నేను వెధవ నవ్వు నవ్వి ఊరుకున్నాను.

* * *

ఆరాత్రికి పెళ్ళి...ఇల్లంతా పిల్లాజెల్లాతో గోలగా ఉంది. వరండాలో పల్లెటూరి మేళం—చెవులు చిల్లులుపడేలా!

పందిరికి ఓ చివరగా మంచం వేసుకు కూర్చున్నాను. చిన్న బావమరదిని పట్టుకొని

పండిత డి గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు.17

శ్రీమతి స్లిప్పర్స్

పేపరు సంపాదించాను. తెలుగు పేపరే! పల్లెటూరాయను, ఇంగ్లీషు పేపరు దొరకలేదు. తెలుగుపేపరు చదివితే చదివినట్లే ఉండదు నాకు. అసలు లేనిదానికన్నా నయమేగా. అదిచూస్తూ కూర్చున్నాను.

శ్రీమతి హడావుడిగా పరుగెత్తుకు వచ్చింది.

పిల్లవాడ్ని మంచం మీద కూలబడేసి స్లిప్పర్స్ విప్పింది.

రాత్రల్లా గదిలో జాగ్రత్తగా మన పెట్టె దగ్గర దాచిపెట్టాను కాని ఇక కుదిరేటట్లు లేదు. మన పెట్టెదగ్గరే మామయ్యగారు కూడా తమ పెట్టెలు పెట్టుకున్నారు...మా మామయ్యగారమ్మాయి మనసంతా యీ స్లిప్పర్స్ మీదే. కాజేస్తుందేమోనని భయంగా ఉంది. పోనీ కాళ్ళకే ఉంచుకుందామంటే మా బామ్మ ఒకతె చాదస్తురాలు. 'అలా ఇంట్లోకి ముచ్చెలతో వస్తావేమే! బయట విడిచిరా' అని కోప్పడుతున్నది... మీకా పుణ్యముంటుంది,"

"సరే ఇక్కడ విడిచి పో...మంచం క్రింద."

"అలా విడిచిపోవటం కాదు. మీరు యిక్కడే కూర్చుంటారని నమ్మకమేమిటీ ...ఎక్కడికి పోతారో ఏమో! మీకాళ్ళకే తొడుక్కోండి...నాకు దిగులుండదు."

హాతోస్మి!

చాలవందామన్నా, వదులవుతాయి అందామన్నా వీలులేదు. మా యిద్దరి పాదాలు ఒకటే సైజు! భగవంతుడొకడుంటే ఆడవాళ్ల పక్షమే! లేకపోతే ఏమిటి చెప్పండి—ఒకే ఆది పాదాలుగల ఒక మొగవాడ్ని ఒక ఆడదాన్ని కలపటం! కలిపితే కలిపాడు, యీ పక్షపాతమేమిటి?!

"మరి నా చెప్పులేం చెయ్యమంటావ్?"

సమయానికి బుద్ధి పనిచేసినందుకు సంతోషించాను.

"అయ్యో! ఇంత తెలివితక్కువ వాళ్లేమండి మీరు! మీ చెప్పులు కాజేసేటంత పనికిమాలిన వాళ్ళెవరండీ! నాకంటే మొఖమల్ స్లిప్పర్సాయను... వాటి పనితనం, షోకూ చూసి అందరి మనసులు చెడిపోతున్నాయిగాని."

"నీకట్లా ఉందికాని, ఎంతలేదన్నా నా చెప్పులు ఇంకో ఏడాది పనిచేస్తాయి"

"అంతగా కాజేస్తే కాజేయనీయండి. వెధవ చెప్పులు...నాలుగు రూపాయలేగా వాటి ధర...ఇంకోజత కొనుక్కుందురుగాని లేద్దురూ మనూరు పోయాక."

తన స్లిప్పర్స్ నా కాళ్ళకి తన కళ్ళముందే తొడిగించి చకచకా వెళ్లిపోయింది.

పేపరు చూస్తూ కూర్చున్నాను. కుర్రవెధవ వీడొకడు, పేపరు చూడనీయడు. పేపరు పట్టుకు లాగుతాడు...చించబోతాడు. పేపరు మడిచి పక్కన పెట్టాను—దాని శ్రేయస్సుకోరి.

"హల్లో శర్మా! ఇక్కడ ఉన్నావేమిటి?"

ఎవరా అని చూశాను. సంధ్య:—కాలేజీలో మా క్లాస్‌మేట్! రెండు జడలు, లిప్‌స్టిక్, కాళ్ళకు మొఖమల్ స్లిప్పర్స్—నా కాళ్ళకున్న రకమే!

చచ్చిన చావయింది.

"ఓ నువ్వా!"

"అవును ... పెళ్ళికూతురు తరఫువా ఏమిటి?"

"అవును... పెళ్ళికూతురు నా మరదలే."

"అల్లా చెప్పు...పెళ్ళికొడుకు మా మరిది"

సంధ్య మెడ చూశాను. మంగళసూత్రం కన్పించలేదు. రాళ్ళ నెక్లెస్ మాత్రం జిగేల్‌మంది. పెళ్ళికొడుకు మరిదెలా అయ్యాడో అర్థం కాలేదు.

అడిగి తెల్సుకుందామంటే సంభాషణ పొడిగించాల్సి వస్తుంది. అక్కడ నుంచి సంధ్య త్వరగాపోతే బాగుండుననిపించింది. ఇంకో సమయంలో అయితే త్వరగాపోతే బాధపడేవాడ్ని. ఎక్కడ నా కాళ్ళస్లిప్పర్స్ చూస్తుందో అని నా ఏడ్పు! కాళ్ళు మంచం క్రింద దాచటానికి ప్రయత్నిస్తున్నాను.

"ఏం చేస్తున్నావ్?"

కనిపెట్టింది నా అవస్థ! అసాధ్యురాలు. ఎంత అసాధ్యురాలు కాకపోతే చదవకుండా ఆనర్స్‌లో ఫస్ట్‌క్లాస్ కొట్టేస్తుంది!

"అహా...ఏం లేదు" నీళ్ళు నమిలాను.

"ఖాళీగా ఉంటున్నావా? నిరుద్యోగమా?! "ఆనర్స్ గ్రాడ్యుయేట్?"

హైగుడ్నెస్! ఉద్యోగం సంగతా సంధ్య అడిగింది. తెప్పరిల్లి చెప్పాను-ఏం చేస్తున్నదీ.

"నువ్వేం చేస్తున్నావ్?"

ఇప్పుడప్పుడే పొయ్యేలా లేదు ... ఏం మాట్లాడకుండా ఉంటే దృష్టి స్లిప్పర్స్ మీదికి పోతుందేమోనని భయంతో అడిగాను.

"క్వైట్ మానింగ్‌లెస్ క్వొశ్చన్! పిల్లలెంతమందని అడిగితే ఐ ఉడ్‌హావ్ ఎప్రీషియేటెడ్ యు."

బయటికి కన్పించకుండా దాచిన మంగళసూత్రం చూపించి "లైఫ్‌లో సెటిల్ అయిపోయాను" అన్నది. సంధ్య ఏమీ మారలేదు. విచిత్రమైన మనస్తత్వం. వింత వ్యక్తిత్వం! చదువుకొన్న ఆడవాళ్ళు పెళ్ళిళ్ళు కావని భయపడుతుంటారో ఏమో పెళ్ళికాగానే మంగళసూత్రాన్ని-గర్వంగా, చూసినవాళ్లందరికీ కనపడేలా—జాకెట్టుపైనే వేసుకుంటారు; సంధ్య ఎక్కడో దాచుకుంది!

"మీ అబ్బాయా?" పిల్లవాడ్ని చూస్తూ ప్రశ్నించింది.

"అవును...నీకింకా పిల్లలేరా?"

ఏదో మాట్లాడుతూ ఉన్నానే గాని సంధ్య ఎక్కడ నా కాళ్ళస్లిప్పర్స్ చూస్తుందోనన్న భయం క్షణక్షణానికి పెరిగిపోతున్నది.

"అంత తెలివితక్కువదాన్ని కాదు."



పిల్లల్ని కంటం తెలివితక్కువా? ఆ 'మానవుడు' ఎల్లా వేగుతున్నాడో?

"ఇక్కడ ఒక్కడివీ ఏం కూర్చుంటావ్. విడిదింటికి పోదాం. రా. మావాళ్ని ఇంట్రడ్యూస్ చేస్తాను"

చచ్చాంరా భగవంతుడా! పెద్దపరీక్షే! చెమటలు పోసినాయి.

"సాయంత్రం వస్తానులే"

"ఇప్పుడు రావటానికి ఏమిటి నీ అబ్జెక్షన్"

నా అభ్యంతరం నేనెలా చెప్పేది. నా అభ్యంతరం ఆమెకు తెలియకూడదు గదా! తెలియచెప్పేపక్షంలో పోనే పోవచ్చును!

"అహఁ ఏం లేదు. సాయంత్రం వస్తా నన్నానుగా?"

"పోనీ మీ శ్రీమతిని చూపించు...దానికీ అభ్యంతరమా?"

ఇక తప్పేటట్లు లేదు.

"లే! త్వరగా! మళ్ళీ నేను పోవాలి."

లేచి నిల్చున్నాను. నేననుకున్నంతా అయింది. సంధ్య దృష్టి స్లిప్పర్స్‌మీదికి పోయింది.

పగలబడి నవ్వింది. పొట్ట చెక్కలవుతుందేమో ననిపించింది. నిలబడి నవ్వలేక కూలబడి మరీ నవ్వింది!.

"హహ్హహ్హా....ఆ...డే...మి...టి ఆడ.. వాళ్ళ...స్లిప్పర్స్"

నేను మాట్లాడలేదు...ఏడుపూ, కోపం రెండూ పోటీపడుతున్నాయి.

"మీ...శ్రీమతివా?"

....

"పెళ్ళిసందట్లో కొత్తాయని మీకు తొడిగి ఉంటుంది. అంతేనా?"

"అవును" ఒప్పుకున్నాను. కాని వాదించటం తెలివితక్కువ!

"అసాధ్యురాలే! మీ శ్రీమతిని తప్పక చూడాలి! పద."

"అక్కయ్యా! బావ రమ్మంటున్నాడు" అంటూ ఒక అయిదేళ్ళ కుర్రాడు అంతలోకి వచ్చాడు.

"సాయంత్రం కన్పిస్తానులే శర్మా! మీ ఆవిడని చూపిద్దువుగాని".

ఆ పిల్లవాడు నన్ను దేముడిలాగా వచ్చి రక్షించాడు. (పిల్లలు దైవసమానులంటారు—ఇందుకే కాబోలు) లేకపోతే మా శ్రీమతిని చూపించటానికి యీ స్లిప్పర్స్ తొడుక్కుని ఆడవాళ్ళమధ్యకి సంధ్యను తీసికెళ్లవలసి వచ్చేది!.

ఇంత నవ్వులపాలు చేసిన స్లిప్పర్సుమీద మహా చెడ్డకోపం వచ్చింది—విసిరి పుచ్చుకుని అవతల పారేద్దా మనిపించింది. కాని చూస్తూ చూస్తూ అంత ధరపెటి కొన్నవి పారేయలేకపోయాను. అదీగాక శ్రీమతి అలిగిందా—ఇక నాకు ఆ ఊళ్ళో మంచినీళ్ళు కూడా పుట్టవు! భయపడ్డాను.

ఏం చేద్దామా అని అయిదు నిమిషాలు ఆలోచించాను. మంచి ఉపాయం తట్టింది.

చుట్టూ చూశాను. దగ్గఱలో ఎవ్వరూ లేరు. స్లిప్పర్స్ విప్పి ఎదురుగా ఉన్న తాటాకుల దడిలో దోపాను—మంచంమీద కూర్చుంటే కనపడేటట్లుగా.

పిల్లవాడు ఏ బుద్ధిన ఉన్నాడో గోల చేయకుండా కూర్చున్నాడు. పేపరు చూడటానికి అవకాశం చిక్కిందికదా అని పేపరు తీశాను. కాని ఏం లాభం చిత్తం శివుడిమీద, భక్తి చెప్పులమీద అన్నట్లు ఉంది నా పరిస్థితి. పేపరే చూస్తానా? స్లిప్పర్స్‌కి కాపలాయే కాస్తానా?.

పదిగజాల్లో మా తోడల్లుడు రమణరావు కన్పించాడు. ఇటే వస్తున్నాడు. రాకుండా ఉంటే బాగుండుననిపించింది. వస్తే నా అవస్థ అతనుకూడా తెలుసుకుని పోతాడేమోనని నా బాధ! ఆ బాధలో చాలా నీచంగా ఆలోచించాను. నావరకు నాకే సిగ్గేసింది. నా ఆలోచనకు పేపరు చూస్తున్నట్లు తల తిప్పుకున్నాను.

"ఏమండీ శర్మగారూ! కులాసానా?"

ఆయనే పలకరించాడు.

"రండి...రండి ఎప్పుడు వచ్చారు?"

"ఇప్పుడే ఒకగంట అయింది."

"అందరూ బాగున్నారా?"

కుశలప్రశ్నలంటే యివే కాబోలు!

ఎలాగో పేపరు సంపాదించినట్లున్నారే!"

పేపరు యిచ్చాను ఆయనకు. పేపరు చూస్తుంటే నా అవస్థ గమనించలేదు.

ఆయన పేపరులో మునిగిపోయాడు. రెండుమూడు నిమిషాలు నిశ్శబ్దంగా భారంగా గడిచినయ్.

స్లిప్పర్స్‌ని పసికట్టిందిలాగుంది - కుక్క ఒకటి తాటాకుదడి దగ్గఱ తారట్లాడుతున్నది. నోటకఱచుకు పోతుందో ఏమో తిప్పలు!

"ఏమిటండోయ్! అంత తదేకంగా చూస్తున్నారు?"

ఆయన నోటీస్ చేశాడు.

"ఆఁ! ఏంలేదు."

"పట్టుచీరె లేమయినా కన్పడుతున్నాయేమిటి?"

మైగుడ్నెస్! ఈయన నన్నపార్థం చేసుకుంటున్నాడు.

"కుక్క బాగుంటేను చూస్తున్నాను."

పచ్చిఅబద్ధం! [అది గజ్జికుక్క! 'ప్రాణ మాన విత్తభంగంబులం దబద్ధం ఆడితే తప్పు లేదుగామరి!

"అంతేగదా...ఇంకేమయినా..."

చివర మింగాడు. సన్నగా నవ్వుతూ. తిరిగి పేపర్లో మునిగిపోయాడు.

దానిదుంపతెగ! ఆ కుక్క యింకా అక్కడే తారట్లాడుతున్నది. ఎగిరింది... అందలేదు...రెండోసారి బలంకొద్ది ఎగిరింది ...అందుకున్నది నోటికఱచుకు పోతున్నది అరెరె! ప్చ్!!

దాన్నికొట్టి ఆస్లిప్పర్స్ తీసుకుందామంటే ఈయనముందు నవ్వులపాలు కావలసివస్తుంది! కొట్టకపోతే అది వాటిని తీసికెళ్ళి 'స్వాహా' చేస్తుంది. శ్రీమతి నన్ను...

హామ్లెట్ కూడా ఇంతకఠినమైన సమస్య నెదుర్కొని ఉండడు!!

కుక్కనోట కఱచుకుపోయింది—నేను నోఱుతెఱచుకు చూస్తూ వూరుకున్నాను.

రమణరావుగారు పేపరు మడుస్తూ—"ఒక్కరే ఏం కూర్చుంటారు రండి... అక్కడ మనవాళ్ళందరూ పేకాడుకుంటున్నారు...మనచేతులు కూడా కలుపుదాం రండి" అన్నారు.

స్లిప్పర్స్‌గొడవ వదిలింది. పోయి ఆడుకుంటే బాగానే ఉంటుంది. కాని శ్రీమతి వచ్చి చూస్తుంది. నాకాళ్ళకి స్లిప్పర్స్ కన్పించవు. 'ఏమయినయ్' అని అడుగుతుంది. నేను చెప్పకా తప్పదు. అంతమందిలో అవమానమూ తప్పదు...

"నేను రానులే, మీరు పదండి."

రమణరావుగారు వెళ్ళిపోయారు.

ఇంకో పదో పదిహేను నిమిషాలలో శ్రీమతి వస్తుంది...వచ్చింతర్వాత...

(33-వ పేజీ చూడండి)

ఓం - తత్ - సత్

సుఖజీవితసేవ

భారతి "సిద్ధ ఆయుర్వేద" మందుల మహిమ, మనదేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్‌మాయిల్ మందు"

చర్మవ్యాధులకు అద్భుత సంజీవి.

—— వివరములకు: ——

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

6/22, మేల్‌మాయిల్ పోస్టు (N. A. Dt.)

పైకెగరి, ఒకటొకటిగా కొడుకు శవాన్ని తనకి కనపడకుండా కప్పివేశాయి. తనమనసు కార్చిన కన్నీరు కండ్లలోనె యిమిడి పోయింది.

*　　*　　*

బహుశః ఈ ఆలోచన లన్నీ శేఖర్ రోడ్డుపైన నడిచిపోతుండగా అతని మనసులో సుడులు తిరుగుతూ వుండివుంటాయి. ఇంతలో శేఖర్ వెనకాల ఎవరో పరుగెత్తుకొంటూవచ్చి అతని భుజంపై తట్టేడు.

"ఏరా! సన్మానసభ మరిచిపోయేవట్రా? ఈ ఆకారమేమిటి? అల్లా చూస్తావేం? టైమయింది, నడు" అని అతన్ని లాక్కుని పోయేడు.

శేఖర్ ని సన్మానించటానికి అతని ఆఫీసు వాళ్ళు ఒక బహిరంగసభ ఏర్పాటుచేసి వట్లున్నారు. అందులో పూలతో అలంకృతమైయున్న వేదికపై ఒక సోఫాలో 'శేఖర్ ని' ఆసీనుణ్ని చేశారు. సభ మొదలయింది. ముగిసింది. తనకి జరిగిన సన్మానానికి శేఖర్ సమాధానం చెప్పాలి. అతనివైపు సభలోని కొన్ని వేల జతలకళ్ళు ఆత్రుతతో చూశేయి. అతని కళ్ళు ఏవైపు చూడలేదు.

స్నేహితుడొకడు అతనిని నిలబెట్టి

"ఏవో నాలుగు ముక్కలు మాట్లాడరా?" అన్నాడు.

అతను నిలబడేవున్నాడు. ఏమి చెప్తాడోనని అందరూ వినడానికి సిద్ధంగానున్నారు. కాని అతడు మాట్లాడటానికి సిద్ధమయిలేదు. అతనికెదురుగా సుందరమైన "తాజమహల్" ఫోటో వ్రేలాడదీయబడివుంది. దానిని చూస్తూనే, అతనినోట నాలుగు ముక్కలు ఖంగున వెలువడ్డాయి.

"తాజ్ మహల్ లో ఏముంది?... ఏముంది?...గోరీ!...గోరీ!" ★

శ్రీమతి స్లిప్పర్స్

(23-వ పేజీ తరువాయి)

ఊహించుకుంటున్నాను...

విసుక్కోడాలూ, యీ సడింపులతో ప్రారంభమై—విసవిసలూ, రుసరుసలదాకపోయి...అక్కడినుండి చిలికి చిలికి గాలివాన అయినట్లు—కన్నీటి కెరటాలు... ఇవేమీ లేకుండా, పెళ్లి కివచ్చిన పదిమందికీ కిళ్ళీలలా వినోదం పంచకుండా...శ్రీమతి కనికరించేటు చేయమని ఏడుకొండల వెంకటేశ్వరస్వామిని ప్రార్థించాను.

ఒక్క పారిజాతపుష్పంకోసం ఆగ్రహించిన అనుంగు అర్ధాంగి సత్యభామ అనుగ్రహంకోసం సాక్షాత్ శ్రీకృష్ణభగవానుడు అన్నగారిమీద దాడితీసి, వదినెగారి తోటలోని పారిజాత వృక్షాన్నే ఊడబెరుక్కురాలేదూ? తప్పేముంది?

కాని ఎందుకనో "లతాంతాయుధు కన్న తండ్రి శిరమచ్చో వామపాదంబునన్ తొలంగ ద్రోసె లతాంగి" అన్న దృశ్యమే కళ్ళలో కన్పించి "సాధుల్నేరముల్ సేయ వేరలుకం జెందిన ఇట్టి కాంత లుచితవ్యాపారముల్ నేర్తురే" అన్న ముక్కుతిమ్మన (ఇంతటి మహత్తర సత్యాన్ని ఆయనలో జీర్ణింపచేసిన ఆయన ఇల్లాలు ఎంత ఘటికురాలో!) ఎలుగెత్తి చాటిన కఠోరసత్యమే సన్నాయి వాద్యాల రొదలను, చిన్న చిన్న పిల్లల రోదనలను (అధిగ)మించి నా చెవుల్లో గింగురులెత్తి చెమటలు పోయించింది...

అనుకున్నంతా అయింది...శ్రీమతి వచ్చింది...భయపడుతూ భయపడుతూ నా అవస్థంతా చెప్పకున్నాను.

"పాతే పోయినయ్ లెండి-వెధవ స్లిప్పర్స్! మీరేమి దిగులు పడకండి...నే నెంత పాపాత్మురాలినండి—మిమ్మల్నింత అవస్థ పెట్టాను!"

ఆ మాటల్తో నేను పడ్డ అవస్థంతా మర్చిపోయాను.

పిల్లవాణ్ని ఎత్తుకుని వాణ్ని ముద్దు పెట్టుకుని, చుట్టూ చూసి ఎవరూ లేరని ధైర్యం తెచ్చుకుని నాకు తన బుగ్గ అందించింది.

అడగకుండానే అందించినదానికిన్నీ, అడిగితే అందించిన దానికిన్నీ భేదంలేదూ?

ఈ కథ శ్రీమతికి చూపించకుండానే పోస్టుచేశాను—పత్రికకి. శ్రీమతి ఆశించినట్లుగా వ్రాశానో లేదో నాకు తెలియదు. రేపు అచ్చులో చూసి అలిగి(గి) ముగ్గులే వేస్తుందో, అనుగ్రహించి ముద్దులే ఇస్తుంద ★

ఉచితము

కాశ్మీర్ శాలువ పెద్ద సైజు రూ. 5/-

మీకు నచ్చిన రంగులలో ప్యాకింగు-తపాల ఖర్చులు రు. 1-50 రెండు శాలువలకు ఆర్డరు పంపిన ప్యాకింగు, తపాలఖర్చులు ఉచితము.

MODERN SHAWL HOUSE (D. A. P.)
Kamla Maket, New Delhi.